# శ్రీకృష్ణరాయలు



సత్తి (జోళదరాశి) చంద్రశేఖర రెడ్డి

# Sri Krishnarayamu by

Gutti (Joladarasi) Chandrasekhara Reddy

© **Gutti Chandrasekhara Reddy**

*First Edition* : **1998**

*Second Edition* : **August, 2014**

*Copies* : **500**

*Price* : **₹ 150/-**

*Publication No.* : **09**

*Cover Picture* : **Bapu**

*Published by* :
**Arts & Letters**
C/o. Hyderabad Study Circle
1-2-365/25/C, Indira Park Cross Roads
Domalguda, Hyderabad-500 029
Ph : 040-27635654

*Copies available at:*
Arts & Letters (9492922764)
Visalaandhra (040-24602946)
Navodaya (040-24652387)
Navayuga (040-24754688)
Telugu Book Shop (040-65347374)

*Printed at:*
**Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. Cross Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph : 040-27645536.

# విషయసూచిక


| | |
|---|---|
| అంకితం | ix |
| ముందుమాట | xi |
| సంస్మరణ | xii |
| మిత్ర ప్రశంస | xiii |
| కృతజ్ఞతలు | xiv |
| నివేదనం | xv |
| ఆశాసనము | xix |
| బహూకృతి | xxi |
| ఆశీస్సు | xxiii |
| హర్షవాక్యం | xxv |
| ఆకాంక్ష | xxix |
| మనసులోని మాట | xxxii |
| శ్రీకృష్ణరాయ వరివస్య | xxxiv |
| శ్రీకృష్ణరాయం మలిముద్రణకు రెండు మాటలు | xxxvii |
| 1. నేపథ్యము | 1 |
| 2. ఆవిర్భావము | 5 |
| 3. ప్రారంభము | 8 |
| 4. వికసనము | 10 |
| 5. ప్రభుత్వము | 15 |
| 6. విజయ యోజనము | 21 |
| 7. రాయ్చూరు విజయము | 23 |
| 8. గజపతి గర్వాపహరణము | 32 |
| 9. పౌరుషము | 34 |
| 10. పరిపాలనము | 36 |
| 11. తెలుగు కీర్తివ్యాపనము | 37 |
| 12. సాహిత్యార్చానము | 41 |

13. సాహిత్య చక్రవర్తిత్వము – సృజనము 44
14. మలిస్మరణము 50
15. భక్తి 51
16. సంసారము 53
17. అసామాన్య వ్యక్తిత్వము 54
18. విధివైపరిత్యము 56
19. విపరిణామము 59
20. విషాదము 63
21. కర్త ఎవరు 66
22. కర్ణాటాంధ్రము 69
23. వర్తమానం 71
24. జన జీవన వైచిత్రి 76
25. ఆదర్శము 77
26. తెలుగు వెలుగులు 78
27. ఆంధ్రవీరము 85
28. తెలుగుజాతి 88
29. తలపులు 89
30. ఆశంస 91
31. తలపోతలు 92
32. వివిధములు 94
33. సంగమ వంశవృక్షము 97
34. సాళువ వంశవృక్షము 98
35. తుళువ వంశవృక్షము 98
36. ఆరవీటి వంశవృక్షము 99
37. ఉపకరించిన గ్రంథావళి 100

# నేపథ్యము

శ్రీహరి నెలవున చెలువొందు ధాత్రిలో
'భారతి' మించె సౌభాగ్య గరిమ
నిఖిల భారతమున నిత్యాన్నపూర్ణగా
అలరు సిరుల వెల్లి 'తెలుగు తల్లి'
శ్రీలు పొంగు తెలుగు సీమలలో విశ్వ
విఖ్యాతి గన్నది 'విజయ నగరి'
విజయ నగర రాజ్య విభులలో గణుతింప
'కృష్ణరాయల' కీర్తి కెరలి పొంగు

ఇట్టి ఆంధ్రోర్వినాథు కీర్తింప దలచి
అంజలి ఘటించి నుతిసేతు నాంధ్ర జనని
మంగళాశీస్సు లందించి మనుపు మనుచు
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 1

'విఘ్నముల్తొలగించి వెలుగును జూపింప
'అంబికా తనయుని' నభినుతింతు
అమ్మయై నా కవిత్వమ్మున నెలకొన్న
'పలుకుల తల్లి' కి ప్రణతు లిడుదు
శోకాన శ్లోకమ్ము వాకొన్న 'వాల్మీకి'
మునికిదె మనసార మ్రొక్కులిడుదు
ఆంధ్ర మహాకావ్య మాద్యుడై కూర్చిన
"నన్నయభట్టు"కు నమసులిడుదు.

పార మెరుగని సాహిత్య వారిధులుగ
అలరు గీర్వాణ కర్ణాటకాంధ్ర కవుల
కెల్ల వారికి మ్రొక్కెద నుల్లమలర
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 2

# ప్రారంభము

కవితా విలాసినీ గాన మాధుర్యాన
తెలుగు లోకము నిన్ను పిలుచు చుండ
కాపాడ రమ్మని కర్ణాట రాజ్యమ్ము
కడు సంతసమున స్వాగతము పలుక
దేవాలయమ్ముల కైవారములు మేలి
స్వరముల నర్చకుల్ పాడు చుండ
విజయనగర ప్రజ వీనుల విందగు
నీ జన్మ వార్తకై నిలిచి చూడ

సాళ్వ తిమ్మని[1] మదినెంతో శాంతి పొంగ
నరస రాజేంద్రు, గుణ శీల నాగమాంబ
పుణ్యముల ప్రోవుగా నీవు పుట్టినావు[2]
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 14

తిరుపతి వేంకటేశ్వరు నెటి మోమున
దరహాస చంద్రికల్లకుకు లీనె
శ్రీకాకుళమ్మున శ్రీ యాంధ్ర విష్ణువు
ఉల్లాసమున చాల యుబ్బి యుండె
సింహాచలంబున శ్రీ నారసింహుడు
చందన గంధమ్ము జగతి నింపె
శ్రీ విరూపాక్షుని శివ దేవు గుడి లోన
జయ గంటలతి పుణ్య సరళి మ్రోగె
ప్రకృతి పులకించి వాసంత పదము పాడె
ఆర్ష ధర్మమ్ము శుభ శకునమ్ము గాంచె
నీవు పుట్టిన వేళ నీ నేల మురిసె
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 15

---

1. మహామంత్రి తిమ్మరుసు

2. కృష్ణరాయల జన్మకాలం గురించి విరుద్ధాభిప్రాయాలున్నాయి. స్థూలంగా అనేకులంగీకరించినది క్రీ.శ. 1474

# ప్రభుత్వము

వీర నృసింహుండు వినువీధి సాగంగ
సామంతు లెందరో శాంతి జెరుప
హద్దుల కావల గ్రద్దలై బహుమనీ
ల్వోరుకై సేనతో పొంచి యుండ
పతి లేక కళదప్ప సతి వోలె రాజ్యమ్ము
కళవళం బొందుచు కాంతి దక్క
విజయనగర సీమ వీరుల శౌర్యమ్ము
నివురు గప్పి యట్టి నిప్ప కాగ

అదనుకై జూచు చున్న తిమ్మరుసు మంత్రి
జన మనోగత మారసి సంతసించి
నిన్ను ప్రభువుగ[1] ప్రకటించె సన్నుతముగ
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 26

తుళువు వంశంబౌట తుళు తల్లి బాసగా
తలచి కన్నడిగులు పలుకు చుండ్రు
రాజ్యమ్ము పేరు కర్ణాటక మౌటచే
కన్నడిగుడ వంచు నెన్ను చుండ్రు
నిన్ను నీ కావ్యాన "కన్నడ రాయ"ంచు
పిలువగా కన్నడ బిడ్డ వండ్రు
పెద్దన వ్రాసి నీ పేరున వెలయించె
"నాముక్త మాల్యద" యనుట కలదు

భ్రాంతి గొలిపెడు పై పూతెలంతె యివ్వి
ఆంధ్రభోజుడ! నీ బాస అక్షరాల
నీదు తెలుగు తనానికి[2] నిజ పతాక
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 27

---

1.రాయల పట్టాభిషేకం 4-2-1509గా నిర్ధారితము

2.తెలుగదేలయన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ తెలుగొకండ!
ఎల్ల నృపులతోడ ఎఱుగవే బాసాడి
దేశ భాషలందు తెలుగు లెస్స

## రాయ్చూరు విజయము

వందల రథములు వరుసగా నమరించి
బహుళాట్టహాసాన బయలు దేర
దంతి ఘీంకారాల ధ్వానాలతో వెన్క
వేలాదులను మించి వెడలు చుండ
అరబు దేశము వార లమ్మిన వాజిపై
లక్షల సైనికుల్ దీక్ష సాగ
పది లక్షలకు మించి బలు పెద్ద సైన్యమ్ము
ఖడ్గ శూలములతో కదను ద్రొక్క

అడుగు త్రొక్కిళ్ళ రేణువుల్ పుడమి నిండ
దండయాత్రకు సాగు నీ దండు[1] జూచి
ప్రాణ భయమున పగవారు పరుగు లిడరె
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 39

1. దండు: 1200 ఏనుగులు, 70వేల అశ్విక దళము, 7,50,000 పదాతి దళం – వీరితోబాటు సహాయకులు, వ్యాపారులు, కవులూ, కళాకారులూ, భోగమువాండ్లూ కలసి మొత్తం 2 లక్షలకు పైనే యని పోర్చుగీసు గుర్రాల వ్యాపారి న్యూనిజ్ కథనం.

# గజపతి గర్వాపహరణము

పాత్రుల[1] ప్రాపున బల గర్వితుండైన
గజపతి[2] పోరుకు గడగు టెరిగి
పాత్రులే గజపతిన్ వంచించి నిను జేరు
నొప్పంద మను వృష యుత్తరాల
కాన్కల తోడుత గజపతి కందెడు
చిత్ర మంత్రాగమ్ము సేయు కతన
భయమంది గజపతి పాత్రుల రావించి
విందుల బెట్టించి విషము నిచ్చి

విగత జీవుల జేసి నీ విజయమునకు
తానె కారణమైనట్టి తంత్ర మరసి
సలిపెద జోహారు తిమ్మయ సచివ మణికి
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 51

ఓడి సింహాద్రిలో నొదిగిన గజపతి
కభయమ్ము నొసగి రమ్మనుచు బిల్చి
ప్రాణమ్ము రాజ్యము దానమ్ముగా నిచ్చి
యతని కన్యాదాన మడిగి నావు
దాసీ సుతుండని దర్పించి పలికిన
గజపతి[3] కూతలు గాసి పెట్ట
కోర లూడిన యట్టి క్రూర సర్పము వోలె
కూతు[4] నీయగ నొప్పి కోరి వచ్చి

తిట్టు నోటను గుప్పించె దీవెనలను
కత్తి నెత్తిన చేతుల కాళ్ళు కడిగి
బిడ్డ నిచ్చెను గజపతి బింక ముడిగి
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 52

---

1. పదహారు మంది పాత్రులు : కళింగ భూపతియైన ప్రతాప రుద్ర గజపతికి సామంతులు.
2. ప్రతాప రుద్ర గజపతి.
3. ప్రతాప రుద్ర గజపతి.
4. అన్నపూర్ణ. ఈమెకు జగన్మోహిని, తుఖ్ఖాంబ అనే పేర్లు కూడా ఉన్నాయి.

# పౌరుషము

మహిషాసురాంతకి మహి నిండ జాచిన
        నాల్కగా నీ కత్తి నాట్య మాడ
జనని దైన్యము మాన్ప సమరాన నింద్రుని
        సుడిగొను గరుడుని చురుకు మెరయ
మును దక్షు దునుమాడ బుట్టిన వీరభ
        ద్రుని రౌద్రమే నీదు రూపు దాల్చ
ఉత్తర గోగ్రహణోత్తర భీభత్సు
        బాహు విక్రమ దీప్తి పరిఢవిల్ల

గుండె లవియంగ ధైర్యమ్ము కూలి పోవ
వనుల జేరిరి నీ వైరి వరులు దాగ
లేరు నీ సాటి వీరులు లేనె లేరు
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 54

బీజాపురాదిల్షా[1] భీతిచే వెను తగ్గి
        దుర్గాలు కోల్పోయి తొలగి పోయె
చీతాపు ఖానుండు[2] శివమెత్తి పైబడి
        తోక ముడిచి గాలి దూరి పోయె
అహమద్నగర పతి అహమద్నిజాం షాహి
        క్షమ వేడి బ్రతుకుకై సంధి గోరె
బుడత కీచు[3] లరబ్బు గడగడ వణకుచు
        కోరిన గుఱ్ఱాల గూర్చు చుండ్రి

ఎదురు లేనట్టి తేజాన హెచ్చి పోయి
గయను, సింహళ సీమల గడుల జేసి
విజయ నగరమ్ము నేలిన వీర వర్య
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 55

---

1. కల్బగిరి (గుల్బర్గా) రాజధానిగా ఉండిన బహ్మనీ సుల్తానులు అయిదు భాగాలుగా విడివడ్డారు.
(అ) బీజపూర్ – ఆదిల్షాహి (ఆ) బెడదకోట (బీదర్), బరీదు షా (ఇ) అహ్మద్‌నగర్ – నిజాంషాహి (ఈ) గోల్కొండ – కుతుబ్‌షాహి (ఉ) బీరార్ – ఇమాద్‌షా

2. సీతాపతి అనే హైందవుడు. గజపతి సామంతుడు. ఓరుగల్లు పాలకుడు.

3. బుడతకీచులు – పోర్చుగీసువారు

# తెలుగు కీర్తి వ్యాపనము

జింజి దుర్గము నందు శ్రీకృష్ణ నాయని[1]
ప్రతినిధిగా నుండ బంపి నావు
రాఘవ నాయక[2] రమణు తంజావూర
మంచి జోదని నియమించి నావు
వీర వేంకట నాయు[3] కేరళం బందున
నిలిపి వైరుల దుమ్ము దులిపి నావు
శ్రీరంగ పట్నమ్ము చిక్క రాయల కిచ్చి
సామంతుగా నిల్పి సాగి నావు

ఇట్టు లాంధ్ర ప్రతినిధుల నెల్ల దిశల
నిలిపి తెలుగు నాసీమల నలర జేసి
తెలుగు తనము గుభాళింప దీర్చి నావు
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 60

కొండవీడున[4] నుండి గోపయా మాత్యుండు
కూర్మి సామ్రాజ్యంపు గొప్ప పెంచె
గోవాకు దరిసీమ కోటల గట్టి కా
పానాయకుండు[5] నీ ప్రతిభ జాటె
ఆదెప నాయకుం[6] డాత్మీయుడై గుత్తి
ప్రాంతాల బాలించి రాణ కెక్కె
రాయచ్చూరు, ముద్గల్లు రాజ్యాల బాలించె
ఓజప నాయకుం[7] డుత్సహించి

మల్ల[8], బజప[9], కొండారెడ్డి[10] మహిత వరులు
ఎందరెందరో నిల్చి నారీయనంత
విజయ భవన స్థంభాలుగా విశ్వ నేత
రిపు విదార దయాలయ కృష్ణరాయ 61

---

1,2,3: కృష్ణరాయలకు యుద్ధంలో జయము చేకూర్చిన సేనానులు.

4: కృష్ణరాయల భార్య తిరుమలాంబ తండ్రి. ఇతనికి శ్యా(చా)మ రాయలు అనే పేరు కూడా ఉన్నది. తిరుమలాంబతో కృష్ణరాయల వివాహం – క్రీ.శ.1498

5,6,7,8,9,10: కృష్ణరాయలకు జయములు చేకూర్చిన సేనానులు.

# సాహిత్య చక్రవర్తిత్వము - సృజనము

'హాలుండు[1], హృద్యమౌనట్టి ప్రాకృత భాష
చిఱు కథల్ వెలయించె చెలువు మీర
'హర్ష భూపాలుండు' నమర భాషను జేసె
'రత్నావళి' యనెడు గ్రంథ రచన
'కవిరాజ మార్గమన్ కన్నడ కావ్యమ్ము'
'వ్రాయించే నృపతుంగరాజు ఘనుడు'
'సుమతి శతకమ' ను సూక్తి చంద్రిక గూర్చె
'బద్దెన' తెలుగున ప్రజలు పొగడ

సంస్కృతాంధ్ర భాషల లోన చతుర మతివి
కావ్య నాటక రచనల నవ్య పథివి
అమరములు నీదు కృతులెల్ల నక్షరములు
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 73

సంస్కృతమ్మున[2] నీవు సంతరించితి వన్న
కావ్య మొక్కటి యేని కాన రాదు
చిక్కిన, నీవు వ్రాసిన "జాంబవతి పరి
ణయ"[3] మనునది యర్థ నాటకమ్ము
నిండుగా లభ్యమౌ నీ యాంధ్ర కావ్య "మా
ముక్త మాల్యద" యన్న మోహన కృతి
అవతారికా కృతం బలసాని దొటచే
కర్తృత్వమును గూర్చి కదనములును

సాక్ష్యముల నెన్నొ గమనించి సత్య మరసి
కృష్ణరాయలె కర్త యీ కృతికి ననిరి
అద్వితీయ మమూల్యమై యలరు నదియు
రిపువిదార దయాలయ కృష్ణరాయ! 74

1. హాలుని కృతి "శాలివాహన సప్తశతి".

2. ఆముక్తమాల్యద కావ్యంలో కృష్ణదేవరాయలే తాను సంస్కృతంలో వ్రాసినవిగా చెప్పుకొన్న కృతులు: (అ) మదాలస చరిత్ర (ఆ) సత్యావధూప్రీణనము (ఇ) జ్ఞాన చింతామణి (ఈ) సకల కథాసార సంగ్రహం (ఉ) రసమంజరి (ఊ) జాంబవతీ పరిణయం. 3. ఇటీవలనే జాంబవతీ పరిణయ నాటకం సమగ్రంగా దొరకడం వల్ల ఆం.ప్ర. అకాడమీ వారు శ్రీ బి.రామరాజు గారు పరిష్కరించగా ముద్రించారు.

# విపరిణామము

ఆత్మజ లిర్వుర నార్వీటి సోదర
వీరుల కిచ్చితి పెండ్లి జేసి
అందు పెద్దల్లుండు ఆదోని నాథుండు
అళియరాముని పేర ఖ్యాతి బడసె
సాహిత్య సద్వారసత్వమ్ము బూని తి
ర్మల దేవి కృతి గూర్చి మహిని వెలిగె
మలికూతురౌ వేంగమాంబ, తా పతి గూడి
పెనుగొండ కోటలో పెంపు మీరె

ప్రౌఢ వయసున తనయుండు ప్రభవ మొంద
తిరుమలుండని పేరిడి పరమ ప్రీతి
దాన ధర్మాల నర్థుల దనిపి నావు
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 99

వయసర్ధశతి జేర వర కుమారుండైన
బాలుడౌ తిరుమలు భావి దలచి
అవకాశ మొదవుచో నధమత్వమున కైన
దొరకొను రాచ బంధువుల నెంచి
పడగెత్తి నిల్చిన పన్నగమ్ముల వంటి
గడిసీమ వైరుల పొడల నరసి
గద్దె నెక్కిన వాని కడు భక్తి గొల్చెడు
రాజ్య యంత్రాంగంపు రక్ష దెలిసి

ఆర్వసంతాల తనయుని నధిపు జేసి
సచివు డప్పాజి సలహాల సాయపడగ
నీవె స్వయముగ మంత్రివై నిలిచినావు
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 100

# తెలుగు వెలుగులు

పొదుపు మాటల లోన పొదిగె భావమ్మెంతో
ఆంధ్ర వాల్మీకి నన్నయ్యభట్టు
ఔచితి-నాటకీయత రంగరించుచు
తీర్చి దిద్దెను కైత తిక్కయజ్వ
రెండు పర్వతముల నిండారగా గల్పె
ఇంపు సొంపారగా నెఱ్ఱప్రగడ
దేశీయ కవితల తేజంబు హెచ్చించె
పాల్కుర్కి సోమన్న పండితుండు

ఇట్లు ప్రాచీన కవులు మునీంద్రు లట్లు
మేలి పథమును మనకు నిర్మించి యిచ్చి
తెలుగు తల్లిని సేవించు తెఱగు నిడిరి
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 133

హరి హర భేదమ్ము హరియించి తన విభు
గాచెను తిక్కన కావ్య మహిమ
శ్రీనాథ కవిరాజు రెడ్డి రాజ్యార్థమై
రాయబారము సల్పి రాణ మెరసి
అలసాని పెద్దన యసిదూసి వీరుడై
అనిలోన పలుమారు లండ నుండె
రామలింగన కూడ రాజ్య రక్షణ సేయ
యుక్తితో వేవిధాలుద్యమించె

ఇట్టులానాటి కవులు వ్యక్తిత్వ నిధులు
కలరు పెక్కురు శ్రేష్ఠులు గణుతి సేయ
వారి దలచిన పున్నెమ్ము వచ్చు గాదె
రిపు విదార దయాలయ కృష్ణరాయ! 134

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Krishnarayamu**

* * *